## లోహాల వ్యథ
## ( సైన్స్ లఘు నాటిక )

(లోహాలన్నీ ఒక చోట సమావేశమవుతాయి. వాటిలో అవి చర్చించుకుంటున్నాయి.)

కాపర్ : అదేంటన్నా!
మనోళ్ళు ఇంత మంది ఉండగా, ఆడెవడినో 'కింగ్' ను చేస్తే మనం ఎలా ఒప్పుకుంటామన్నా!

ప్లాటినం : ఏంటి కాపర్ ! నువ్వు చెప్తున్నది.
ఏం మాట్లాడుతున్నావు ?

కాపర్ : అదే అన్నా ! మనలో మూడు తెగలున్నాయి.
మనం చాలా మంది ఉన్నాం.
అయినా, మనకు గుర్తింపు లభించటం లేదన్నా ! అదే నా బాధ.

వెండి : సూటిగా చెప్పు. సుత్తి లేకుండా చెప్పు.
క్లారిటీగా చెప్పు. కన్ఫ్యూజన్ లేకుండా చెప్పు.

ప్లాటినం : కూల్ ! కూల్ ! బంగారం.

బంగారం : రాజు అనే వాడు మెజారిటీ పీపుల్ నుండి రావాలి కదన్నా !
అది రూలు కూడా. అలాంటిది.
మన తెగలో వాళ్ళను కాదని ఆడెవడో 'కార్బన్' గాడ్ని
'కింగ్ ఆఫ్ ఎలిమెంట్స్' అంటే మనం ఎందుకు ఒప్పుకోవాలన్నా ! చెప్పు.

అన్నీ లోహాలు : (లేచి నిలబడి, చేతులెత్తి నినాదాలు చేస్తూ ....)
అవును. వ్యతిరేకిస్తున్నాం.

ప్లాటినం : ఇప్పుడు చెప్పండి. మనలో ఎవరిని 'రాజు' గా ఎంపిక చేద్దాం.

లిథియం : ................ చాలా చురుకైనోడు. అతడ్ని రాజుగా చేద్దాం.

వెండి : .................... విలువైనది. దాన్ని రాజుగా చేద్దాం.

నికెల్ : ............... ను రాజుగా చేద్దాం. వాడు చాలా గట్టిగా ఉంటాడు.

థోరియం : ఇవన్నీ కాదు. రాజు అజేయ శక్తి సంపన్నుడు అయి ఉండాలి.

కాల్షియం : మెగ్నీషియం ను రాజుగా చేద్దాం. ఇతడ్ని ఎందుకు రాజును చేయకూడదు?

అల్యూమినియం : ................ను రాజును చేస్తే కాస్త మధ్యవర్తిగా ఉంటాడు.

జింక్ : రాజు ఎండనక, వాననక, పగలనక, రాత్రనక కష్టించి పనిచేయాలి.
కనుక ................ రాజుగా చేస్తే బావుంటుందేమో! ఆలోచించండి.

అన్నీ లోహాలు : (ముక్త కంఠంతో....)
అంగీకారమే. అంగీకారమే.

సోడియం : అన్నా ! లిథియం తమ్ముడు చిన్నవాడు.
విషయాలేవీ సరిగ్గా తెలియవు. తన మాటలు పట్టించుకోకూడదు.
మా కుటుంబంలో పెద్దవారైన ఫ్రాన్సియం ను రాజుగా చేస్తే బావుంటుందేమో! అని నా అభిప్రాయం.

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

ప్లాటినం : ఓ ! వెండి ! కాస్త నెమ్మదించు.

లోహాలు : (అందరూ చప్పట్లు కొడతారు.)

రుబిడియం : ఏం ఫ్రాన్షియం ! నిన్ను రాజుగా చూడాలని సోడియం ఎంతో ఆలోచించి త్యాగం చేస్తే నువ్వు ..
నీళ్ళు త్రాగి ఊసేసినంత ఈజీగా రాజుగా ఉండనంటున్నావు ?
(మెల్లగా ఫ్రాన్షియం కు మాత్రమే వినబడేలాగా చెవిలో గుసగుస గా అంటుంది.)

ఫ్రాన్షియం : నేను ఎంతో ముందు చూపుతో ఆలోచించి నాకు రాజు పదవి వద్దన్నాను.
ముందు ముందు నీకే తెలుస్తుందిలే.
ఎవరో ఒకరు మనోడే రాజు కావాలి. నువ్వు కాసేపు గమ్మునుండు.
(మెల్లగా రుబిడియం కు మాత్రమే వినబడేలాగా చెవిలో వేగంగా ఎవరైనా వింటారేమో అన్నట్టు టెన్షన్ పడుతూ గుసగుస గా అంటుంది.)

ప్లాటినం : అయినా , రాజు అంటే ఒక పదవి కాదు. ఒకరిచ్చేస్తే తీసేసుకోవడానికి.
రాజు అంటే ఒక బాధ్యత.
రాజు అంటే ఒక బరువు.
రాజు అంటే ఒక ఆదర్శం.
రాజు అంటే ఓ ధైర్యం.
రాజు అంటే ఓ ధృఢత్వం.
రాజు అంటే ఓ శక్తి.
అంతే గానీ రాజు గా ఉండడం ఆషామాషీ వ్యవహారం కాదు.

ప్లాటినం : వదిలేయండి. వెండిని నిందించకండి.
తనకు ఇష్టమైన వారి పట్ల అభిమానం ప్రదర్శించడం కోసం ఎవరైనా అలాగే ప్రవర్తిస్తారు.

వెండి : అన్నా ! ఇది నా మీద సెటైర్లు వేసే సమయమా ?

.......... : అన్నా ! మా కుటుంబంలో నా కంటే కొంచెం తక్కువ యాక్టివ్ గా ఉన్నప్పటికీ, ...
అందరి దృష్టిలో అత్యధిక చురుకుదనం, చర్యాశీలత గలవానిగా పేరు పొందినది ...........
........... ను రాజుగా ఎంపిక చేస్తే బాగుంటుందేమో అని నా అభిప్రాయం.
నాలాగా తను క్షయం చెందే వాడు కాదు. రూపాలు మార్చే వాడు కాదు.

పోనీ మధ్యవర్తిగా ఉంటే తనని రాజుని చేస్తే ఎలా ఉంటుంది ?

అన్నా వాడి కంటే అమ్మాయి ఎంతో మేలన్నా !
చెయ్యి పట్టుకుంటే చెప్పుతో కొట్టినట్టు ఉంటాది.

పోనీ .................... అతను
ఏందన్నా రాగి తోడు లేకుండా ఒక్క అడుగు బయట వేయగలడా తను. వాడు రాజెట్ల అవుతడన్నా !
..................
అయితే రాజుగా ఉండడానికి **సరైనోడు** ........................

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com